# ముంగిట ముత్యాలు

(తెలుగు బాల వెలుగు కిరణాలు)



శ్రీమతి భమిడిపాటి బాలాత్రిపురసుందరి

# ముంగిట ముత్యాలు

(తెలుగు బాల వెలుగు కిరణాలు)


## శ్రీమతి భమిడిపాటి బాలాత్రిపురసుందరి



ప్రచురణ :

స్పందన సాహితీ సమాఖ్య

**MUNGITA MUTYAALU**

POETRY

Smt. Bhamidipati BalaTripura Sundari

**స్పందన సాహితీ సమాఖ్య**

**ప్రచురణ నెం :** 76

**ముద్రణ :** ఆగస్టు, 2010

**చిత్రకారుడు :** శ్రీ కె.పాణి

**ప్రతులకు :**

శ్రీమతి బి. బాలాత్రిపురసుందరి

57-14-24, న్యూ  పోస్టల్ కాలనీ

రోడ్ నెం 1, వి.వి.రావు స్ట్రీట్

పడమట, విజయవాడ - 520 010

సెల్ : 94401 74797

**వెల : రూ.100/-**

© Author

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. *Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

## బతుకు అర్థాన్ని వివరించే భాషాయత్నం

కృష్ణాజిల్లా రచయితల సంఘం నిర్వహిస్తున్న అపూర్వమైన, అపురూపమైన, సాహిత్య కార్యక్రమాల్లోనూ, తెలుగుభాషా పరిరక్షణ ఉద్యమంలోనూ క్రియాశీల కార్యకర్తలు చాలా మంది ఉన్నారు. వారందరికీ చోదకశక్తిని కూర్చే ప్రముఖులు సర్వశ్రీ మండలి బుద్ధప్రసాద్, గుత్తికొండ సుబ్బారావు, డా.జి.వి.పూర్ణచందు వంటి అతిరథ మహారథులు. ఆ కార్యకర్తల్లో ఒక నిశ్శబ్ద తరంగంగా నాకు పరిచయమైనవారు శ్రీమతి బాలాత్రిపురసుందరి గారు.

ఆరోగ్యవంతమైన సమాజం రూపొందటానికి, రేపటి తరానికి అందజేయవలసిన ముఖ్యమైన సాధనాలు ఆరోగ్యకరమైన సంస్కృతీ, సాహిత్యాలు. ఈ కీలకాన్ని నిబద్ధంగా చేబూని అటు సాంస్కృతికంగా, ఇటు సాహిత్యపరంగా తమవంతు కృషి చేస్తున్నవారిలో సుందరిగారు ఒకరు. అన్ని రంగాల్లోనూ విలువలకి తిలోదకాలివ్వటం వర్తమాన సామాజిక సన్నివేశం. దీని ' దిద్దుబాటు' కి సాహిత్యం ఎంతగానో ప్రయోజనకరమైనది. ఈ ఆశయమే సుందరిగారి రచనలకు ప్రేరణ.

భవిష్యత్తు తరాలకు తెలుగు సాహిత్యమే కనుమరుగవుతుందేమోనన్న భయం వర్తమాన భాషా సాహితీ సందర్భం. ఈ స్థితిలో పిల్లల్ని భాషా సాహిత్యాల పట్ల ఆకర్షితుల్ని చేయటానికి కూడా కొందరు ప్రత్యేక కృషి చేస్తున్నారు. అలాంటి రచయిత్రుల్లో సుందరిగారొకరు.

అటు భారతీయ సాహితీ వారసత్వ సంపదను బాలబాలికలకు తెలియ జేయాలనే వాంఛతోనూ, ఇటు తెలుగు నుడీ నానుడీ ప్రాముఖ్యతను తల్లిదండ్రులకూ, పిల్లలకూ, ఉపాధ్యాయులకూ గుర్తు చేయాలనే ఆకాంక్షతోనూ, రచనలు చేస్తున్నారు సుందరి. ఆ ప్రయత్నంలో భాగంగా ఇప్పటికే ' అవతారాల కథలు' , ' ఏకలవ్యుడు' , ' దేవయాని కథలు' , ' యోగివేమన' వంటి పుస్తకాల్ని ప్రచురించారు. దైవపరమైన, ఆధ్యాత్మికమైన విషయ వివరణం చేస్తున్నా, రచయిత్రి దృష్టిలో సామాజిక పరమైన వాంఛితార్థం మీద ఉండటం అభినందనీయంగా వుంది. అవతారాల గురించి వ్రాస్తూ ' యథాయథాహి ధర్మస్య|| శ్లోకాన్ని సందేశాన్ని తమదైన తెలుగు శైలిలో ఉటంకించారు. అలాగే ' ఏకలవ్యుడు' కథ లోని తాత్త్వికతని వింగడిస్తూ మనిషి స్వయంకృషితో ఆశయ సాఫల్యాన్ని ఎలా సాధించవచ్చో చెప్పారు.

సుందరిగారు ప్రస్తుతం ఈ పుస్తకంలో తెలుగు భాషాప్రాభవ ప్రాశస్త్యాన్ని ఒక వినూత్నమైన భావగేయకావ్యంగా ఆవిష్కరించారు. శిశువుగా, చిన్నపిల్లగా ఒక పాప తన కథ తాను చరణాలు చరణాలుగా చెప్పుకొచ్చింది. తద్వారా బాల్యంలోని వివిధ దశల్ని, ఆయా దశల్లో జరిగే సంఘటనలతో అనుసంధానించి తెలుగుదనాన్ని రచయిత్రి రంగరించారు. బారసాల సందర్భంలో ' పేరు పెడతామని పెద్దాళ్ళు వచ్చారు / తరతరాల పేర్లు తగిలించి పెట్టారు/ పాపనేడ్పిస్తారు బడిలోకి వెడితే/ పిచ్చి పేర్లన్నీ వద్దనీ అమ్మ చెప్పింది' ' అంటుంది. నామకరణం తర్వాత, గుప్పిళ్ళు మూస్తే చలిమిడి, బోసినోట నువ్వుండలు, బోర్లా పడితే బొబ్బట్లు, అడుగుకు అరిసెలు, గడప దాటితే గారెలు, అన్నప్రాశన, అక్షరాభ్యాసం.... ఇలా వేడుకల పర్వం సాగింది. చివరికి బడిలోకి వెళితే

అమ్మా నాన్నా బదులు మమ్మీ డాడీ! ఈ ధోరణి వద్దనీ, తెలుగు సంప్రదాయాన్నీ, ఆచారవ్యవహారాల్నీ, పాటనీ, మాటనీ, మురిపాల ముచ్చట్లనీ, బాలలకి సరళమైన తేట తెలుగులో అందించిన సుందరిగారు అభినందనీయులు.

**"నా భాషలోనే నే చదువుతా**

**పొలిమేర దాటినా పొలికేక వేస్తా**

**తెలుగే నాకు అక్షరలక్ష**

**తెలుగు తల్లికి జయహో...!"** అంటుంది.

కవిత్వమైనా, ఇతర సాహిత్య ప్రక్రియలైనా సుందరివంటి కవయిత్రులూ, రచయిత్రులూ సమాజాన్ని వీక్షించే చూపుని నిశితం చేసి, వర్తమాన సంక్లిష్టతకూ, సంకీర్ణతకూ విశ్లేషణం వ్యాఖ్యానాల్ని సమకూర్చటంలోనే మొత్తం సాహిత్య ప్రయోజనం యిమిడివుంది. ఈ ప్రయోజన సిద్ధికి జరిగే కృషికి స్వాగతం పలికి ప్రోత్సహించాలి పాఠకలోకం. ఈనాడు అధికసంఖ్యలో వస్తున్న ప్రచురణలు ఈ ప్రోత్సాహాన్ని కూడా ఋజువు చేస్తున్నాయి. సుప్రసిద్ధ కవి శివారెడ్డి ఒక కవితలో "కవులేం జేస్తారు"? అని ప్రశ్నించి సమాధానాలిస్తూ "తెల్లకాయితానికి అనంత శక్తినిస్తారు" అంటారు! ఆ శక్తిని సంధానిస్తున్న సుందరి గారికి అభినందనలు!! ఆమె సాహితీ ప్రస్థానం చైతన్యవంతంగా సాగాలని ఆకాంక్షిస్తున్నాను.

హైదరాబాద్ విహారి

14.08.2010 సెల్ :9848025600

# అంకితం

చిన్నారి నా - అబ్బుల్లార!
పొన్నారి నా - హబ్బుల్లార!
తెలుగు వెలుగు జిలుగుల్లార!
తెలుగు తల్లి మెడలో ముత్తెల్లార!
ఇక్కో
ఇక్కో
ఈ ముత్యాలు!
"మీ దోసిళ్ళలోనే
ఇవి పదిలం"



## శ్రీపాద శ్రీమయి, శ్రీపాద శ్రీరాం లకు

### మాతృభాషలోనే బిడ్డల వికాసం

అమ్మ కడుపున పెరుగుతున్నప్పుడే బిడ్డకు అమ్మ భాషా సంస్కృతుల స్ఫూర్తి అలవడుతుంది. ఆ భాషే బిడ్డకు మాతృభాష అవుతుంది.

ఆ బిడ్డకు జరిగే బాలసారె, అన్నప్రాశన వంటి వేడుకలు ముచ్చట్లు మాతృభాషా సంస్కృతుల్లోనే ఉంటాయి కనుక అమ్మ భాషనే అర్థం చేసుకుంటూ పెరుగుతారు. కానీ, దురదృష్టవశాత్తూ దీపం వెలిగించి, హారతిచ్చి, అక్షింతలు వేసి ఆశీర్వదించే పుట్టినరోజు సంప్రదాయాన్ని నోటితో ఊది దీపాలార్పి చాకుతో కేకును కోసే విధానంలోకి మనం మార్చి వేస్తున్నాం.

అమ్మా, నాన్నా అని పిలవడం నేర్చుకున్న తెలుగుబిడ్డని బలవంతపు విద్యావిధానంలో ప్రవేశపెట్టి, మమ్మీ, డాడీ అనిపించడం వలన ఆ బిడ్డ వ్యక్తిత్వ వికాసం దెబ్బతింటోంది. అందుకే తెలుగు బిడ్డలు తెలుగుభాషా సంస్కృతులలోనే పెరిగి పరిణతి చెంది, ఆంగ్లం వంటి ఇతర భాషలెన్నయినా నేర్వాలి. ఇదే నా కవితా సంపుటి లక్ష్యం! దీన్ని సాధించవలసిన బాధ్యత, మాతృభాషను పరిరక్షించగలిగిన అవకాశం తెలుగు తల్లులకు మాత్రమే ఉందని గుర్తు చేస్తూ... తెలుగు తల్లులందరు స్పందిస్తారని నమ్ముతున్నాను.

తన ముందు మాటలతో నన్ను ఆశీర్వదించిన ప్రముఖ సాహితీవేత్త, కవి, శ్రీ పదచిత్ర రామాయణ కర్త శ్రీ విహారిగారికి నా ధన్యవాదాలు చెప్పుకొంటున్నాను. ఈ కృతికి తన ప్రతికృతితో ఆకృతి కలిగించిన చేయి తిరిగిన మేటి చిత్రకారుడు శ్రీ కె.పాణి గారికి, నన్ను కార్యకర్తగా, రచయిత్రిగా ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు శ్రీ గుత్తికొండ సుబ్బారావుగారికి, రచనా వ్యాసంగంలో సలహాలు, సూచనలు ఇస్తూ నా పురోభివృద్ధికి తోడ్పడుతున్న కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, శతగ్రంథ రచయిత డా|| జి.వి.పూర్ణచందు గారికి, లయోలా కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా|| వెన్నా వల్లభరావు గారికి, తెలుగుశాఖాధిపతి డా|| గుమ్మా సాంబశివరావుగారికి, రిటైర్డ్ ఇంజనీరు శ్రీ టి.శోభనాద్రి గారికి, ఈ కవితా సంపుటి అచ్చు వేయించడానికి సహకరించిన ' స్పందన సాహితీ' సమాఖ్య వారికి, అందంగా అచ్చు వేసిన శ్రీశ్రీ ప్రింటర్స్ విశ్వేశ్వరరావు గారికి నా కృతజ్ఞతలు.

రచయిత్రిగా ఎదగడానికి సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్న నా భర్త సూర్యనారాయణ శర్మ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు.

కృతి స్వీకర్తలు చిరంజీవులు శ్రీపాద శ్రీమయి, శ్రీపాద శ్రీరాం కార్తీక్‌లకు నా శుభాశీస్సులు

**భమిడిపాటి బాలాత్రిపురసుందరి.**



అమ్మకడుపులోనే - ఉన్నా
అన్నీ వింటూనే - ఉన్నా
వివరంగా - చెప్పమన్నా
అమ్మకదే సందేహం - చెప్పేదెలాగని!



ఇక్కడున్నా - నా కన్నే తెలుసన్నా
అభిమన్యుడి కథ - వినలేదా
మర్చిపోయి - ఉంటావ్లా
అమ్మో!- గుర్తుచేసుకోమన్నా!



అష్టావక్రుడు పలకలేదా - వేదాన్ని?
ఆపలేదా అమ్మకు జరిగే - అరాచకాన్ని?
పురాణాలే చెప్పాయిగా - ఇవన్నీ....
ఊపిరితోనే - భాషపుడుతుందని!



తెలుగు తల్లి - అందించేది
తెలుగు బిడ్డనేనని - తెల్పాను
తెలుగు గడ్డ మీద - పుట్టాను
పురిటి గడ్డను - నేను !

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=211